## పిల్లలమర్రి శివాలయాల్లో జిల్లా జడ్జిల పూజలు

పిల్లలమర్రి ఎరుకేశ్వరాలయంలో జిల్లా జడ్జిలు

సూర్యాపేట రూరల్/అర్వపల్లి, అక్టోబర్ 5 : పట్టణ పరిధిలోని పిల్లలమర్రి గ్రామంలో చారిత్రాత్మక శివాలయాలను జిల్లా జడ్జిలు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేసి, ఎరుకేశ్వరాలయంలో ఏర్పాటు చేసిన కనకదుర్గ అమ్మవారి విగ్రహాన్ని దర్శించుకున్నారు. వారిలో జిల్లా జడ్జి గోవర్ధన్‌రెడ్డి, సబ్ జడ్జి శ్రీవాణి, పీడీఎం కోర్టు జడ్జి కె.సురేశ్, ఏడీఎం జె. ప్రశాంతి, కోదాడ జేఎఫ్‌సీఎం జడ్జి భవ్య, జేఈఎఫ్‌సిఎం మారుతీ ప్రసాద్, హుజూర్‌నగర్ కోర్టు సబ్ జడ్జి శ్యామ్‌కుమార్, తుంగతుర్తి జేఎఫ్‌సీఎం జడ్జి ఫర్వీన్ కౌసర్, పోర్టు పోలియో జడ్జి టి.మాధవిదేవి తదితరులు ఉన్నారు. అనంతరం అర్వపల్లి మండలంలోని యోగనంద లక్ష్మీనరసింహాస్వామి, సూర్య దేవాలయంలో జిల్లా జడ్జిలు ప్రత్యేక పూజలు చేశారు.

## జడ్జిలకు పదోన్నతి

సూర్యాపేటలీగల్, అక్టోబర్ 5 : జిల్లాలో పని చేస్తున్న ముగ్గురు జూనియర్ సివిల్ జడ్జిలు, సీనియర్లుగా పదోన్నతి పొందారు. సూర్యాపేట జూనియర్ సివిల్ జడ్జిగా పని చేస్తున్న కె.సురేశ్‌కు కోదాడకు సీనియర్‌గా, కోదాడ జూనియర్ సివిల్ జడ్జి ఎన్.శ్యాంసుందర్ భువనగిరి సీనియర్‌గా, తుంగతుర్తి జూనియర్ సివిల్ జడ్జి పర్వీన్ కౌసర్ సూర్యాపేట సీనియర్ సివిల్ జడ్జిగా నియమిస్తూ రాష్ట్ర హైకోర్టు శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. బదిలీ అయిన స్టేషన్‌కు ఈ నెల 24లోపు రిపోర్టు చేయాల్సి ఉంది. సూర్యాపేట సీనియర్ సివిల్ జడ్జి పి.శ్రీవాణి జిల్లా లీగల్ సర్వీస్ సెక్రటరీగా బదిలీ అయ్యారు.

## వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

- డీఎంహెచ్‌ఓ కోటాచలం


రాజీవ్‌నగర్ పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ కోటాచలం

సూర్యాపేట, అక్టోబర్ 5 : వైద్య, ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటించకుంటే చర్యలు తప్పవని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. వ్యాధి నిరోధక టీకాలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. పీహెచ్‌సీకి వచ్చే రోగుల వివరాలను రోజువారీగా నమోదు చేయాలన్నారు. అనంతరం రోగులతో మాట్లాడి వైద్య సేవల గురించి తెలుసుకున్నారు.

## తాళం వేసిన ఇండ్లే టార్గెట్

- అంతర్ జిల్లా దొంగల అరెస్టు
- 10 తులాల బంగారం, 75 తులాల వెండి, 4సెల్‌ఫోన్లు, ఆటో, 2బైక్‌లు స్వాధీనం

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రవి

సూర్యాపేట రూరల్, అక్టోబర్ 5 : తాళం వేసిన ఇండ్లను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగల ముఠాను రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. రూరల్ సర్కిల్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎస్పీ రవి వివరాలు వెల్లడించారు. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మునగలవీడు గ్రామానికి చెందిన దాసర మురళి, దాసరి జంపయ్య, మాదగోని సుమన్, రాజులకొత్తపల్లి గ్రామానికి చెందిన అంగడి సురేశ్ ముఠాగా ఏర్పడ్డారు. ఈ నేపథ్యంలో సూర్యాపేట పట్టణంలోని జనగాం క్రాస్ రోడ్డులో దొంగతనం చేసేందుకు పథకం వేసుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వారిని పట్టుకొని విచారించగా ఇప్పటి వరకు వివిధ జిల్లాల్లో 13 ఇండ్లలో దొంగతనాలు చేసినట్లు అంగీకరించారు. ఏ-1 దాసరి మురళిపై పీడీయాక్ట్ కేసు నమోదు కాగా చర్లపల్లి జైలులో 15నెలలు శిక్ష అనుభవించినట్లు తెలిపారు. నిందితుల నుంచి 10తులాల బంగారం, 75 తులాలు వెండి, 4సెల్‌ఫోన్లు, 1ఆటో, 2 బైక్‌లు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. నేర పరిశోధన చేసిన రూరల్ సీఐ సురేందర్‌రెడ్డి, ఎస్ఐ బాలూనాయక్, సిబ్బందిని డీఎస్పీ అభినందించారు. సమావేశంలో ఏఎస్ఐ వెంకన్న, సిబ్బంది ఇరుగు బాబు, అస్గర్‌అలి, యాదగిరి, సుదర్శన్, శ్రీరాములు, ఉమామహేశ్, వేణు, రమేశ్, వీరస్వామి, రవి పాల్గొన్నారు.

## సారా స్థావరాలపై దాడులు

గరిడేపల్లి మండలం రేగుల తండాలో ఎక్సైజ్ దాడులు

హుజూర్‌నగర్/గరిడేపల్లి, అక్టోబర్ 5 : పోలీస్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో శనివారం సారా స్థావరాలపై దాడులు జరిపారు. చింతలపాలెం మండలం ఎర్రకుంట తండాకు చెందిన భూక్యా వీరా ఇంటి నుంచి 10లీటర్ల సారా, 150 లీటర్ల బెల్లం పానకం, మేళ్లచెర్వు మండలంలోని పలు తండాల్లో 250లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. గరిడేపల్లి మండలం రేగుల తండాకు చెందిన కాంతమ్మ, తేజావత్ వెంకటమ్మ ఇంటి నుంచి 8లీటర్ల సారా, 400 లీటర్ల పానకం, పాలకవీడు మండలం కొత్త తండాకు చెందిన గుగులోతు బుజ్జి వద్ద నుంచి 5.5 లీటర్ల సారా, నేరేడుచర్ల మండలం బూర్గుల తండాకు చెందిన మాలోతు లక్ష్మి వద్ద నుంచి 2లీటర్ల సారాను స్వాధీనం చ ఏసుకొని అందరిపై కేసు నమోదు చేసినట్లు సీఐ నాగార్జునరెడ్డి తెలిపారు. ఈ దాడుల్లో సివిల్ ఎస్ఐలు నరేశ్, అంతిరెడ్డి, రవీందర్, లక్ష్మీ నరసింహ, ఎక్సైజ్ ఎస్ఐలు దివ్య, వెన్నెల, జగన్మోహన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు ఏర్పాటుకు కృషి : ఎమ్మెల్యే

అర్వపల్లి, అక్టోబర్ 5 : మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామానికి వెళ్లే మట్టి రోడ్డుపై త్వరలోనే బీటీరోడ్డు నిర్మిస్తామని ఎమ్మెల్యే సామేల్ హామీ ఇచ్చినట్లు యువజన కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు కేసాని రాహుల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్డు మొత్తం గుంతలు పడి ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా సొంత ఖర్చులతో మొదట గుంతలను పూడుస్తానని, బీటీ రోడ్డును వేసవిలో నిర్మిస్తామని తెలిపినట్లు చెప్పారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073. NT-331783-All

WANTED PLOTS

★హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య, గ్రీన్‌సిటీ, మౌంట్ ఓపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Broakers. 9553973999 / 6303049720. NT-336725-All

PLOT FOR SALE

★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202. NT-338782

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ సల్లగూండ.

సల్లగూండ : 9182777626 | సల్లగూండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | నార్కట్‌పల్లి : 9182777630 | చండూరు : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777106 | తొలుపునూరి : 9182777638


## ప్రతి ఒక్కరి వివరాలు నమోదు చేయాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సర్వే వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేటటౌన్, అక్టోబర్ 5 : కుటుంబంలోని ప్రతి ఒక్కరి వివరాలను డిజిటల్ కార్డులో నమోదు చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. పట్టణ పరిధిలోని 37వ వార్డులో జరుగుతున్న డిజిటల్ కార్డు సర్వేను కలెక్టర్ పరిశీలించి మాట్లాడారు. నియోజవర్గంలో పైలట్ ప్రాజెక్టు కింద 37వ వార్డులో 5బృందాలు సర్వే చేస్తున్నాయన్నారు. ఒకే ఇంట్లో ఇద్దరు కుమారులుండి వారికి వివాహం జరిగితే రెండు ప్రత్యేక కుటుంబాలుగా గుర్తించి వివరాలను రెండు ప్రత్యేక డిజిటల్ కార్డులో నమోదు చేయాలని సూచించారు. ఇంట్లో ఎవరూ లేకపోతే మరుసటి రోజు వెళ్లి వివరాలు పొరపాట్లు లేకుండా జాగ్రత్తగా నమోదు చయాలని చెప్పారు. ఇప్పటి వరకు 37వ వార్డులో 501 గృహాల్లో సర్వే పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.

### కొనసాగుతున్న డిజిటల్ సర్వే

హుజూర్‌నగర్ : పట్టణంలోని 4వ వార్డు లో శనివారం డిజిటల్ కార్డు సర్వే కొనసాగింది.

### పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించాలి : కలెక్టర్

సూర్యాపేట : జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అన్ని విభాగాలు సహకారం అందించి ప్రొత్సహించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శనివారం జిల్లా పరిశ్రమల ప్రొత్సాహక కమిటీ సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. కొత్త పరిశ్రమల స్థాపనకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సింగిల్ విండో ద్వారా అనుమతి ఇవ్వాలన్నారు. పీఎం విశ్వకర్మలో భాగంగా 18 రకాల స్వయం ఉపాధిపై ఇచ్చే శిక్షణ వివరాలను తెలుపాలని ఆదేశించారు. ఐడీఎం, డీపీఓ, పరిశ్రమల శాఖ అధికారులు పరిశీలించి నివేదికలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో పరిశ్రమల శాఖ మేనేజర్ సీతారాం, ఎల్డీఎం బాబూజీ, సీపీఓ కిషన్, ఫైర్ ఆఫీసర్ జానయ్య, ఎంవీఐ ఆదిత్య, సీటీఓబీ యాదగిరి, మాధవి, శంకర్, వెంకటేశ్వర్లు, ఉదయభాస్కర్ పాల్గొన్నారు.

## గడ్డం వెంకటస్వామికి నివాళి

సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో కాకా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఏఎస్పీ నాగేశ్వర్‌రావు

సూర్యాపేటటౌన్, అక్టోబర్ 5 : మాజీ కేంద్ర మంత్రి, స్వర్గీయ గడ్డం వెంకటస్వామి జయంతి సందర్భంగా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ స్థానిక మున్సిపల్ కార్యాలయంలో, చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణతో కలిసి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్డీఓ వేణుమాధవ రావు, కమిషనర్ బి.శ్రీనివాస్, తాసీల్దార్ శ్యాంసుందర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఎండీ.గౌసుద్దీన్, ఎస్ఎస్ఆర్ ప్రసాద్ పాల్గొన్నారు.

**జిల్లా పోలీసు కార్యాలయంలో**

సూర్యాపేటటౌన్ : జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏఎస్పీ నాగేశ్వర్‌రావు, జనార్దన్‌రెడ్డి, డీఎస్పీ మట్టయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ వీర రాఘవులు, సీఐ చరమందరాజు, ఆర్ఐ నారాయణరాజు, ఆర్ఐ నరసింహ వెంకటస్వామి చిత్రపటానికి నివాళులర్పించారు.

నేరేడుచర్ల : స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్‌చైర్మన్ అలక సరిత, కమిషనర్ యడవెల్లి అశోక్‌రెడ్డి వెంకటస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వార్డు అధికారులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్/తిరుమలగిరి/మద్దిరాల : పట్టణ మున్సిపల్ కార్యాలయంలో శనివారం గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, కమిషనర్ యాఖూబ్ పాష, సీనియర్ అసిస్టెంట్ రంగారావు, మున్సిపల్ సిబ్బంది నివాళులర్పించారు. తిరుమలగిరి మున్సిపాలిటీ కార్యాలయంలో సిబ్బంది కూడా నివాళులర్పించారు. మద్దిరాల ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## పంచాయతీ కార్యదర్శులు బాధ్యతగా వ్యవహరించాలి

- అడిషనల్ డీఆర్డీఏ శిరీష

సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ డీఆర్డీఏ శిరీష

మేళ్లచెర్వు, అక్టోబర్ 5 : గ్రామాల్లో జరిగే మహాత్మా గాంధీ ఉపాధి హామీ పనుల్లో పంచాయతీ కార్యదర్శులు బాధ్యతగా వ్యవహరించాలని అడిషనల్ డీఆర్డీఏ శిరీష అన్నారు. 2023-24 ఆర్థిక ఏడాదిలో మండలంలో జరిగిన ఉపాధి పనులపై శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఓపెన్ ఫోరమ్ నిర్వహించారు. రైతులకు ఉపయోగపడే పనులను గుర్తించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధి పనుల్లో జరిగిన అవకతవకలకు గాను రూ.32వేలు జరిమానా విధించి, రూ.39,865 రికవరీకి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ భాజా అజ్జర్‌అలీ, అంబుడ్స్‌మ్యాన్ లచ్చీరాంనాయక్, విజిలెన్స్ ఆఫీసర్ లింగారెడ్డి, అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ ఆషారాణి, ఎంపీఓ గోపి, ఏపీఓ శైలజ, ఎస్ఆర్పీ సాంబశివచారి, పంచాయతీ కార్యదర్శులు, టీఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలి : డీఐఈఓ

మాట్లాడుతున్న జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి భానునాయక్

నడిగూడెం, అక్టోబర్ 5 : విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా ముందుకెళ్లాలని జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి వి.భానునాయక్ అన్నారు. మండల కేంద్రంలోని కేఎల్ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి. విజయనాయక్, అధ్యాపకులు షేక్ జానిపాష, కె శ్రీధర్, సీహెచ్ కృష్ణ, బి.మహేశ్, ఎన్.ఈశ్వర్, కె.శ్రీనివాస్, రజిత, సుజాత పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : ప్రకృతితో మమేకమయ్యే పండుగ బతుకమ్మ అని డీఐఈఓ భానునాయక్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం బతుకమ్మ సంబరాల్లో హాజరై మాట్లాడారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ బ్రహ్మచారి, అధ్యాపకులు శ్రీనివాస్‌రెడ్డి, రాజు, రవి బాబు, రమణారెడ్డి పాల్గొన్నారు.

## పీహెచ్‌సీలో బతుకమ్మ

నేరేడుచర్ల : పీహెచ్‌సీలో బతుకమ్మలతో వైద్య సిబ్బంది

నేరేడుచర్ల, అక్టోబర్ 5 : మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో వైద్యాధికారి నాగిని ఆధ్వర్యంలో శనివారం బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. కోలాటాలు, పాటలతో ఆడి పాడారు. బతుకమ్మలను అందంగా ముస్తాబు చేసిన వారికి బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో హోమియో వైద్యురాలు శృతి, సీహెచ్ఓ శ్రీనివాస్, సూపర్‌వైజర్లు ధనమ్మ, వెంకటేశ్వర్లు, సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

చిలుకూరు : మండల పరిధిలోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థినులు శనివారం బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమా మహేశ్వర్‌రావు, ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి, హెచ్ఓడీలు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినులు బతుకమ్మ ఆడారు. కళాశాల ప్రిన్సిపాల్ రాజమోహన్‌రావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎల్ ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన

నూతనకల్‌లో స్థలాలను పరిశీలిస్తున్న తాసీల్దార్, ఎంపీడీఓ

మద్దిరాల, అక్టోబర్ 5 : మండలంలోని రెడ్డిగూడెం శివారులో రెడ్డి క్రమబద్ధీకరణ కోసం ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్న భూములను పంచాయతీరాజ్, రెవెన్యూ, చిన్ననీటి పారుదల శాఖ అధికారులు కలిసి శనివారం పరిశీలించి వివరాలను జీపీఎస్ ప్రత్యేక యాప్‌లో పొందుపర్చారు. గతంలో వచ్చిన 676 దరఖాస్తుల్లో ఇప్పటివరకు 40 పూర్తి చేసినట్టు తాసీల్దార్ అమీన్‌సింగ్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి ఉన్నారు.

నూతనకల్: ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్న మండల కేంద్రంలోని 77 సర్వే నంబర్‌లో గల స్థలాలను తాసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ సునీత శనివారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వారి వెంట డీటీ వంశీరాజ్. ఆర్ఐ హసన్, ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి రవిశర్మ ఉన్నారు.

గుంతలోకి పల్టీ కొట్టిన కారు

## కారు పల్టీ.. వ్యక్తి మృతి

మద్దిరాల, అక్టోబర్ 5 : మండలంలోని రెడ్డిగూడెం శివారు ఎన్‌హెచ్ 365పై శనివారం కారు పల్టీ కొట్టి వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన బత్తిని రవీందర్‌గౌడ్, రమేశ్, మాన్‌సింగ్, సత్తయ్య కారులో మహబూబాబాద్ నుంచి మద్దిరాల మీదుగా హైదరాబాద్ వెళ్తున్నారు. ఈ క్రమంలో రెడ్డిగూడెం శివారులోకి రాగానే ఈదురు గాలులతో కురుస్తున్న వర్షానికి రోడ్డు మార్గం సరిగా కనిపించక పోవడంతో కారు అదుపు తప్పి పక్కన ఉన్న గుంతలో పల్టీ కొట్టింది. ఈ ఘటనలో రవీందర్‌గౌడ్ కారులోనే ఇరుక్కుపోగా మిగతా ముగ్గురు స్వల్ప గాయాలతో బయట పడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని క్రేన్ సాయంతో కారును వెలికి తీసి చూడగా అప్పటికే రవీందర్‌గౌడ్ మృతి చెంది ఉన్నాడు. మృతుడి కుమారుడు అజయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించినట్టు హెడ్ పీసీ శ్రీను తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో.. వ్యక్తి మృతి

అనంతగిరి, అక్టోబర్ 5 : మండల పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందగా శనివారం మధ్యాహ్నం ఫిర్యాదు అందినట్లు ఎస్ఐ నవీన్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కోదాడ పట్టణంలోని అశోక్ నగర్‌కు చెందిన బత్తుల కోటేశ్వర్‌రావు, చల్లా బాలాజి(27) ఇద్దరు కలిసి వ్యక్తిగత పని నిమిత్తం బైక్‌పై కోదాడకు వెళ్లారు. తిరిగి సాయంత్రం అశోక్ నగర్‌కు వస్తున్న క్రమంలో కోటేశ్వర్‌రావు బైక్‌ను వేగంగా నడుపడంతో సన కళాశాల వద్దకు రాగానే ఆదుపుతప్పి కింద పడ్డారు. ఈ ఘటనలో బైక్‌పై వెనుక కుర్చున్న బాలాజికి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుడి బావ కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## డీజే నిషేధం

చిలుకూరు, అక్టోబర్ 5 : కలెక్టర్ ఆదేశాల మేరకు డీజే సౌండ్ సిస్టిమ్‌ను మండల వ్యాప్తంగా నిషేధిస్తున్నట్లు ఎస్ఐ రాంబాబు గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదేశాలను బేఖాతరు చేస్తే డీజేను ఉపయోగించిన వాహన యజమానితో పాటు, కిరాయికి తీసుకున్న వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## అనారోగ్యంతో బిచ్చగాడు మృతి

కోదాడ రూరల్, అక్టోబర్ 5 : మండల పరిధిలోని నల్లబండగూడెం శివారు రామాపురం క్రాస్ రోడ్డు వద్ద శనివారం అనారోగ్యంతో బిచ్చగాడు మృతి చెందాడు. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 40 ఏండ్ల క్రితం ఎక్కడ నుంచో వచ్చిన మూగ, చెవుడు ఉన్న వ్యక్తి (65) రామాపురం క్రాస్ రోడ్డులో గల హోటళ్లలో పనిచేస్తూ జీవనం సాగించేవాడు. వయస్సు మీద పడడంతో పని చేయలేక భిక్షాటన చేసి జీవనం సాగిస్తుండగా అనారోగ్యంతో మృతి చెందినట్లు తెలిపారు. బైక్ మెకానిక్ ఎస్‌కే. సుభాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## గ్రామ పంచాయతీ వర్కర్ మృతి

నాగారం, అక్టోబర్ 5 : మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్ భూతం అంజయ్య(51) అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎంపీడీఓ దారా శ్రీనివాస్ మృతుడికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. పంచాయతీ నిధుల నుంచి రూ.10వేలు మృతుడి కుటుంబ సభ్యులకు అందించారు. ఆయన వెంట రాష్ట్ర కారోబార్ సంఘం ప్రధాన కార్యదర్శి చొల్లేటి శ్రీనివాసచారి, పంచాయతీ కార్యదర్శి జలగం అంబేద్కర్ ఉన్నారు.

## వరిలో యూరియా తగ్గించాలి

- జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి

పాలకవీడులో వరిపొలాన్ని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి

పాలకవీడు, అక్టోబర్ 5 : వరిపొలాల్లో యూరియా వాడకం తగ్గించాలని జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం పలువురు రైతుల వరి పొలాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రస్తుతం వరిలో ఆకుచుట్ట పురుగు ఎక్కువగా ఉందని క్లోరిఫైరిఫాస్ 20శాతం, ఇండాక్సికార్బ్ లీటర్ చొప్పున పిచికారీ చేయాలన్నారు. పైరు మొదలులో 20నుంచి, 30 దోమలుంటే బుప్రొఫెజిన్ మందు 1.6 లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. కాండం తొలుచు పురుగుకు కార్టాప్ హైడ్రాక్లోరైడ్ పిచికారీ చేయాల్సిందిగా చెప్పారు. అనంతరం మండల కేంద్రంలో ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఎరువుల అమ్మకాలు ఈపాస్ ద్వారా మాత్రమే చేయాలని వ్యాపారులకు సూచించారు. ఆయన వెంట ఎఈఓలు వెంకటేశ్, గోపి, రైతులు సత్యనారాయణ, సింగారయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### ప్రకృతి వ్యవసాయంతో నేలకు రక్షణ : శాస్త్రవేత్త కిరణ్

గరిడేపల్లి : ప్రకృతి వ్యవసాయంతో నేల, వాతావరణంలో మిత్ర పురుగులను పరిరక్షించుకోవచ్చని కేవీకే మృత్తికా శాస్త్రవేత్త ఏ.కిరణ్ వివరించారు. గడ్డిపల్లి కేవీకేలో ప్రకృతి వ్యవసాయంపై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలు శనివారం 3వ రోజుకు చేరుకున్నాయి. నేల సారం పెంచే విధానం, వర్మి కంపోస్టు, వర్మీ వాష్, తెగుళ్ల యాజమాన్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సస్యరక్షణ శాస్త్రవేత్త డి.ఆదర్శ్ ఉన్నారు.

### నేలను కాపాడుకోవాలి : గోపి

నడిగూడెం : ప్రకృతి వ్యవసాయం చేసి నేలను కాపాడుకోవాలని సిరి ఫౌండేషన్ చైర్మన్ మొలుగూరి గోపి అన్నారు. మండల పరిధిలోని వల్లాపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. పంటల్లో రసాయనాలు అధికంగా వాడొద్దని సూచించారు.

## అవకాశవాదులను నమ్మొద్దు

- కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు యోగానందచార్యులు

మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ధరూరి యోగానంద చార్యులు

అర్వపల్లి, అక్టోబర్ 5 : వ్యక్తిగత అవసరాలు, రాజకీయ లబ్ధి కోసం ఇతర పార్టీల నుంచి వచ్చే అవకాశవాద నాయకులను నమ్మొద్దని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ధరూరి యోగానందచార్యులు ఆరోపించారు. అర్వపల్లి మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాము గత 15 ఏండ్లుగా నియోజకవర